క్లుప్తంగా

వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

రుద్రవరం: కొండమాయపల్లె పంచాయతీ మజరా వెలగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీ గోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామికి శనివారం భక్తులు విశేష పూజలు చేశారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అర్చకులు ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు నిత్య పూజలు గావించిన అనంతరం పట్టువస్త్రాలతో అలంకరించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బాలోత్సవం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(న్యూటౌన్): జిల్లా స్థాయి నంది బాలోత్సవం పోటీల్లో పట్టణానికి చెందిన గురురాజ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు డైరెక్టర్ షేక్షావలిరెడ్డి శనివారం తెలిపారు. సీనియర్ విభాగంలో తారకేశ్వర్ ప్రథమ బహుమతి, జూనియర్స్‌లో సాయివర్షిణి, చిత్రలేఖనం విభాగంలో ధరణీధర్‌రెడ్డి, పద్య పఠనంలో గాయిత్రి, తెలుగులో మాట్లాడుదాంలో తారకేశ్వర్, క్లాసికల్ డ్యాన్స్ పి.సరయూ, సీనియర్స్ విభాగంలో త్రివేణి, ఏకపాత్రాభినయం సీనియర్స్ విభాగంలో సుభాన్, జానపద నృత్య పోటీల్లో బహుమతులు సాధించారని చెప్పారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

శిరివెళ్ల: 2024 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ వంశీధర్, ఎస్ఐ సురేష్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతు 31వ తేదీ రాత్రి గుంపులు, గుంపులుగా తిరగరాదని, కేకలు వేయరాదన్నారు. మద్యం సేవించడం, బైక్‌లపై ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై కేక్‌లు కట్ చేయరాదని, రాత్రి 10 గంటల తర్వాత హోటళ్లు, దుకాణాలు మూసేయాలని సూచించారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించరాదని చెప్పారు.

అనుమతి లేని మందులు కొనుగోలు చేయొద్దు

శిరివెళ్ల: ప్రభుత్వ అనుమతి లేని సంస్థలు, వ్యక్తుల నుంచి మందులను కొనుగోలు చేయొద్దని యర్రగుంట్ల ప్రభుత్వ వైద్యాధికారి షబ్బీర్ వలి శనివారం తెలిపారు. మదర్ సరీ్వస్ సొసైటీ, ఛారిటబుల్ ట్రస్ట్ ప్రైవైట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో డెంగీ, స్వైన్ ఫ్లూకు మందులు అమ్ముతామని పాఠశాలలకు వస్తున్నారన్నారు. వారికి జిల్లా వైద్యాధికారి నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రజలు, హెచ్‌ఎంలు, సర్పంచులు గమనించాలని కోరారు.

తైక్వాండో పోటీల్లో రాణించిన విద్యార్థులు

నంద్యాల(న్యూటౌన్): రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నంద్యాల క్రీడాకారులు రాణించారని మాస్టర్ అబ్దుల్ మజీద్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో ఏపీఎస్‌ఆర్‌ఎం హైస్కూల్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సీనియర్ పోటీల్లో జూనియర్ విభాగంలో తేజశ్వర్‌నాయుడు(రజిత), ఉస్మాన్(కాంస్య), సీనియర్ విభాగంలో సానియా (కాంస్య) పతకాలు సాధించారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మారుతికుమార్ క్రీడాకారులను అభినందించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉయ్యాలవాడ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సూచించారు. శనివారం మండలంలోని సుద్దమల్ల, పడిగెపాడు గ్రామాల్లో సర్పంచ్‌లు రామమద్దిలేటి రెడ్డి, హసానమ్మ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప్ గ్రామ సభ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పోస్టాఫీస్‌లో అందుతున్న పలు కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈఓ పీఆర్‌డి వెంకటేశ్వర్లు, ఏపీఓ రవిప్రకాష్, ఏఓ రాజేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే



గోవిందపల్లెలో సర్వేను పరిశీలిస్తున్న చంద్రశేఖర్

శిరివెళ్ల: కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే జరుగుతుందని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం గోవిందపల్లెలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నూతన క్యాలెండర్‌ను డీఈఓ సుధాకర్‌రెడ్డి, ఆపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయభాస్కరరెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక డీఈఓ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర కోశాధికారి కృష్ణార్జునరెడ్డి, మల్లికార్జున, పినాకపాణి, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

శిరివెళ్ల: నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ సర్వనరసింహ స్వామి ఆలయ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సీఐ వంశీధర్ శనివారం ఆవిష్కరించారు. అంతకు ముందు ఆలయ మర్యాదలతో సీఐకు ధర్మకర్త లు స్వాగతం పలికారు. స్వామి వారికి సీఐ దంపతులు పూజలు చేశారు. అలాగే నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద్ కుమార్ స్వామి వారికి పూజలు చేశారు. మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు నరహరి, క్యాలెండర్ దాత ధర్మకర్త నుసి నాగిరెడ్డి, ఈఓ నరసయ్య పాల్గొన్నారు.



సామాజిక సాధికార సభకు హాజరైన జనసందోహం



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి

నంద్యాల.. జనసంద్రం

నంద్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం భారీగా తరలివచ్చారు. యాత్రకు అడుగడునా జనం స్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో నంద్యాల జనసంద్రంగా మారింది. మళ్లీ జగనే కావాలనే నినాదం మారుమోగింది. గాంధీచౌక్ వద్ద నిర్వహించిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. – నంద్యాల



బైకు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి



ఫ్యాన్ గిర గిరా తిరుగుతుందని చూపుతున్న మహిళలు



కళాకారుల నృత్య ప్రదర్శన



శ్రీనివాస సర్కిల్‌లో సామాజిక సాధికార యాత్రకు ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రేన్‌తో గజమాలను వేసి ఆహ్వానం పలుకుతున్న దృశ్యం



వైఎస్సార్ వేషధారణలో అభిమాని

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం



మహిళలతో మాట్లాడుతున్న గంగుల అవంతిరెడ్డి

ఆళ్లగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నాయని వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు గంగుల అవంతిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నంద్యాల రోడ్డులో శనివారం రాత్రి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, చక్రపాణి, రమేష్‌గౌడ్ నజీర్ ఉన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

నంద్యాల(సెంట్రల్): మానవాళి ఆరోగ్యానికి చిరుధాన్యాల వాడకమే శ్రీరామరక్ష అని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి శ్రీనివాస సెంటర్ వరకు మిల్లెట్ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, పరిశోధన స్థానం సహ సంచాలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఎంపీ జ్యోతి ప్రజ్వలన, జెండావిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీ

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

నంద్యాల: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నంద్యాల, గోస్పాడు మండలాల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్రం కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసింది. నంద్యాల మండల అధ్యక్షుడిగా పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులుగా జగదీశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా నాగనందిరెడ్డి, శేఖర్‌రెడ్డి, బాలుడు, ట్రెజరర్‌గా ఉమామహేశ్వరరావు, కార్యదర్శులుగా జయమోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తేజారెడ్డి, రోజమ్మ, పెద్దపుల్లయ్య, సభ్యులుగా జయమ్మ, పూలరోజ, షేక్‌బాషా, బాలచెన్నయ్య, రంగమ్మ,షహీన, రాణెమ్మ, ఇక్బాల్, ప్రసాద్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాంబిరెడ్డి, కలాంను నియమించారు. గోస్పాడు మండల అధ్యక్షుడిగా పీపీ జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కోటేశ్వరరెడ్డి ప్రధాన కార్యదర్శులుగా సుధాకర్‌రెడ్డి, శివంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ట్రెజరర్‌గా కృష్ణారెడ్డి, కార్యదర్శులుగా ఉశేనయ్య, సునీత, కాంతారెడ్డి, రాజారెడ్డి, శివరామకృష్ణారెడ్డి, సభ్యులుగా పెద్ద వెంకట, అంకన్న, రాజు, రామకృష్ణమ్మ, శివంకర్‌రెడ్డి, గంగారావు, సూర్యప్రకాష్‌రెడ్డి, ప్రసాద్, ఇంద్రారాణి, శాంతకుమారి, లక్ష్మిదేవి, పీ లక్ష్మిదేవి, జమాల్‌బీ, రామాచంద్రారెడ్డి, వెంకటేశ్వరరావును నియమించారు.

ఆళ్లగడ్డ: మండల అధ్యక్షుడిగా కాశెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ నాగశేషుడు, గజ్జల రంగస్వామి రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా గోన విశ్వనాథ్‌రెడ్డి, విజయచంద్రారెడ్డి, కాశెట్టి నాగంద్ర, కోశాధికారి రామిరెడ్డి శివరామలింగారెడ్డి, కార్యదర్శులు గుద్దేటి సోమశేఖర్‌రెడ్డి, బచ్చు విష్ణువర్ధన్‌రెడ్డి, అంబటి నాగమద్దిలేటి రెడ్డి, మీసాల పాములేటి, సుద్దమల్ల వెంకటరమణ, బోయ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు దూదెకుల దత్తయ్య, గువ్వ మోహన్‌రెడ్డి, పనజగాళ్ల చంద్రశేఖర్, అన్నె సుధాకర్‌రెడ్డి, కుమ్మరి సుబ్బరాయుడు, బొందల పుల్లయ్య, అంబారపు ప్రసాద్, నాసారి సుదర్శన్, వి నాగరాజును నియమించారు.

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ..

ప్రెసిడెంట్ జి నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ చక్రపాణిరెడ్డి, పి శివశంకర్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, జనరల్ సెక్రటరీలు ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ఎస్ నరేంద్రరెడ్డి, ఎన్. చెన్నయ్య, ఎం సంజీవ కుమార్, ఎస్ శ్రీనివాసరెడ్డి, డి. గిరి, కోశాధికారి ఎం.రాజారెడ్డి, సెక్రటరీ ఎం.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు డి.శివ, శంకర్‌రెడ్డి, పి.రాజు, సుబ్బయ్య ఆచారి, ఎంవీఎస్ నరసింహులు, జి ధనుంజయ, ఎం.రామ్మోహన్‌రెడ్డి, ఎం.కిశోర్, ఎ.మనోహర్, పి.శ్రీనివాసులు, హెచ్‌ఎం సాంబశివుడు, ఎ నరసింహారెడ్డి, ఇలక్ష్మయ్య, జి పాములేటి, ఎం. మూర్తి, డి. నాగరాజు, బి. మోహన్, టి. రాఘవేంద్ర, కె బాలన్న ఉన్నారు.

చాగలమర్రి..

ప్రెసిడెంట్ జి. కుమార్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ పి. వెంకటరమణ, ముల్లా ఖాదర్‌బాషా, జనరల్ సెక్రటరీలు ఆర్. శ్రీనివాసులు, ఈ. మల్లారెడ్డి, కె. అబ్దుల్లా, కోశాధికారి ఎం. మహమ్మద్ రఫీ, కార్యదర్శులు బీవి సుబ్రహ్మణ్యం, పి.నరసింహులు, కె.శేష రమేష్, జి.మాబు, చాకలి సుబ్బయ్య, కె.చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు ఎం.రామానాయక్, సల్మాన్, పి.పెద్దరాముడు, టీఎన్ మహబూబ్‌బాషా, ముల్లా షెక్షావలి, డి.సుబ్బరాయుడు, కాలంగిరి సుబ్బారాయుడు, వెంకటసుబ్రమణ్యం, పి.గంగాధర్.

దొర్నిపాడు..

ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ కె.మోహన్‌నాయుడు, లక్కు చంద్రశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీస్ కాకర్ల వెంకటసుబ్బనాయుడు, పగిడాల ప్రతాప్‌రెడ్డి, బుడ్డారెడ్డిగారి శివరామిరెడ్డి, కోశాధికారి బి.లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యదర్శులు శ్రీపతిప్రసాద్, శీలం ప్రసాద్‌రెడ్డి, కె.మనోహర్‌రెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, రామచంద్రుడు, కె.సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ వై.సుభాష్‌రెడ్డి, గోలుసుల శ్రీరాముడు, దశరథరామిరెడ్డి, పెద్దబోయిన ప్రసాద్, జల్లి మల్లికార్జున, ఆలమూరి వెంకట సుబ్బారెడ్డి, పాదం శ్రీనివాసులు, జె.నాగరాజు, పీఎం అంకన్న.

రుద్రవరం..

ప్రెసిడెంట్ కెఎల్ ప్రసాద్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ ఓఏ గఫూర్ సాహెబ్, ఎస్.కృష్ణుడు, జగనర్ సెక్రటరీస్ బి.ప్రతాప్, వీర కృష్ణమూర్తి, మాధవ, కోశాధికారి పి.లక్ష్మీకాంతరెడ్డి, కార్యదర్శులు, ఆర్.శేఖర్‌రెడ్డి, బోయిని భాస్కర్, ఎస్.నాగముని, పి.బ్రహ్మయ్య, రమేష్ రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ తిరుపతి రెడ్డి, ఎల్.వెంకటకృష్ణ, పి.వెంకటేశ్వర్లు, ఎస్. మహేంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, బాలవెంకట, హరినారాయణ, టి. హరినారాయణ, కె. భాస్కర్‌రెడ్డి, డి. మనోహర్, సుధాకర్, చాకలి నాగార్జున, వెంకటేష్, డి. వెంకటేష్, వెంకట చంద్రుడు.

శిరివెళ్ల..

అధ్యక్షుడు ఇందూరు ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ జీ.నారాయణ, జి.అబ్రహాం, జనరల్ సెక్రటరీలు ఎస్.జయానందరెడ్డి, గాజా.కృష్ణారెడ్డి, ఎ. రఘునాథ రెడ్డి, కోశాధికారి వీఎస్ సత్యనారాయణ, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎం.నాగభూషణం రెడ్డి, ఎల్.చంద్ర, విశ్వనాథ్‌రెడ్డి, పెద్ద ఉశేన్ రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు రిజాజ్, ఎస్.పురుషోత్తం, ఎస్.రాంభూపాల్‌రెడ్డి, ఎ.ప్రసాద్‌రెడ్డి, ఎం.జగన్నాథరెడ్డి, శివలింగారెడ్డి, రామపుల్లయ్య, దేవదానం, గాలి ప్రకాశం, ఎన్.జాకీర్

ఉయ్యాలవాడ..

ప్రెసిడెంట్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ నారాయణమ్మ, ఎస్.బాలిరెడ్డి, జనరల్ సెక్రటరీలు పి.శివప్రసాద్‌రెడ్డి, పి.ఎర్రారెడ్డి, ఎ.రామకృష్ణారెడ్డి, కోశాధికారి బి. పార్థసారధిరెడ్డి, కార్యదర్శులు కె. షేక్షావలి రెడ్డి, కె. హనుమంతురెడ్డి, బి.కళావతి, కె.గురివిరెడ్డి, పి.శివారెడ్డి, జి.గుర్రప్ప, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ సహదేవుడు, కె.శ్రీనివాసరెడ్డి, డి. హసానమ్మ, దస్తగిరమ్మ, గీతాదేవి, నారాయణరెడ్డి, ప్రసాద్, అరుణ, కె.మహాలక్ష్మి, ఈశ్వరయ్య, డి గుర్రప్ప, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, డి.జమిలా, రాజేశ్వరిని నియమించారు.

అటవీ సంరక్షణకు కృషి

ఆళ్లగడ్డ: అటవీ సంరక్షణకు కృషి చేస్తున్నామని ఆత్మకూరు స్క్వాడ్ డీఎఫ్ఓ రామకొండారెడ్డి పేర్కొన్నారు. రుద్రవరం రేంజి నూతల సెక్షన్ పరిధిలో సౌత్, నార్త్ బీట్లలో చేసిన ఫైర్‌లైన్ పనులను పరిశీలించారు.అలాగే నల్లమల అటవీ ప్రాంతం అహోబిలం పరిసరాల్లో ఉన్న బేస్ క్యాంప్‌లను, సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులు, వృక్ష సంపద సంరక్షణకు చేపట్టిన పనులు సక్రమంగా సాగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అలాగే అడవిలో పచ్చదనం మరింత పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రేంజర్ శ్రీకాంత్, మహానంది, రుద్రవరం రేంజి అధికారి శ్రీపతినాయుడు, డీఆర్వో ముర్తుజా,ఫారెస్టర్ మక్తర్ ఉన్నారు.

పంట కోత ప్రయోగంతో ఉపయోగం

రుద్రవరం: పంట కోత ప్రయోగం రైతులకు ఎంతో ఉపయోగమని నంద్యాల డీఈ అండ్ ఎస్ వేణుగోపాల్, డీవైఎస్‌ఓ రమణ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏఓ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో రవిచంద్రన్ అనే రైతు సాగు చేసిన వరిలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 చదరపు మీటర్లలో ప్రయోగం చేయగా 20.260 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. సగటున ఎకరానికి 45బస్తాల దిగుబడి వచ్చినట్లని చెప్పారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

ఉయ్యాలవాడ : హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక సమరత సేవా ఫౌండేషన్ రాయలసీమ ధర్మ ప్రచారక్ చౌడూరు ఈశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రామాలయంలో ధర్మ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని భజన సంఘాలన్నీ కోదండ రామాలయం నుంచి బస్టాండు మీదుగా గంగమ్మ దేవాలయం వరకు పురవీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. ఎస్ఎస్ఎఫ్ జిల్లా పరియోజిక్ ప్రముఖ్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎస్ఎస్ విభాగ్ కుటుంబ ప్రబోదిక్ రామకృష్ణ, జిల్లా కన్వీనర్ పత్తి నాగమోహన్‌రెడ్డి, ఆళ్లగడ్డ డివిజన్ ధర్మ ప్రచారక నరసింహారావు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన

రుద్రవరం:మడలంలోని ఓటర్లకు డెమో ద్వారా బూత్ లెవెల్ అధికారులు ఓటు వినియోగం అవగాహన కలిప్తున్నారు. కొండమాయపల్లె,వెలగలపల్లె, ఆర్.కొత్తపల్లె గ్రామాల్లో శనివారం బూత్ లెవెల్ అధికారులైన వీఆర్వోలు నరసింహ,నీలకంఠేశ్వర్, పుల్లయ్య ఓటర్లకు ఈవీఎంలను ఎలా వినియోగించాలో నమూనా ఈవీఎంలతో వివరించారు.



మిట్నాలలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారిణులు



క్రికెట్‌పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ భక్తవత్సలమ్మ



చిన్నకంబలూరులో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

గుర్తుండిపోయేలా క్రీడా పోటీలు

నంద్యాల(అర్బన్): చరిత్రలో గుర్తుండిపోయేలా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని పోటీల నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపీ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మిట్నాల, పుసులూరు, భీమవరం తదితర గ్రామాల్లో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించారు. భీమవరంలో సర్పంచ్ భక్తవత్సలమ్మ ప్రారంభించిన కబడ్డీ, క్రికెట్ పోటీల్లో ఇరుజట్లు అత్యంత ప్రతిభ చూపాయి. పీఎస్ ప్రసన్నలక్ష్మి, ఉప సర్పంచ్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. అలాగే.. పట్టణంలోని 37వ వార్డు నందమూరినగర్‌లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ముగిశాయి. కౌన్సిలర్ సంజిదా, ఇన్‌చార్జ్ యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో టీం-1పై టీం-2 విజయం సాధించింది.

రుద్రవరం:మండలంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. పది సచివాలయాల పరిధిలో ఎంపిక చేసిన 5 రకాల ఆటల పోటీలను సచివాలయ ఉద్యోగులు,వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించారు. చిన్నకంబలూరులో కబడ్డీ పోటీలు, నర్సాపురంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు.



దొర్నిపాడులో వాలీబాల్ ఆడుతున్న యువకులు

ఉయ్యాలవాడ : క్రీడాకారులను వెలికితీసేందుకే ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వివిధ గ్రామాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రీడాకారులకు పంచాయతీ కార్యదర్శులు కిట్లను అందజేశారు. ఉయ్యాలవాడ, హరివరం, మాయలూరు ఉన్నత పాఠశాలల క్రీడా మైదానాల్లో క్రికెట్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పంచాయతీ కార్యదర్శులు నూర్‌బాషా, లక్ష్మి సువర్ణ, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గోస్పాడు: మండలంలోని దీబగుంట్ల, గోస్పాడు, యాళ్లూరు హైస్కూల్‌లోని మైదానాల్లో క్రీడా పోటీలను ఎంపీడీఓ అనసూయ, తహసీల్దార్ విజయశేఖర్ పరిశీలించారు. పలు గ్రామాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారని చెప్పారు. ఎంఈఓలు అబ్దుల్‌కరీం, సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

దొర్నిపాడు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం వాలీ బాల్ పోటీలు నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,ఈఓపీఆర్డీ శ్రీనివాసులు,పీడీ దేవేంద్ర పాల్గొన్నారు.



సుద్దమల్లలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న దృశ్యం



ఉయ్యాలవాడలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



దీబగుంట్లలో బాల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు

గుండెపోటుతో న్యాయవాది మృతి

నంద్యాల(వ్యవసాయం): పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాసులు బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. విషయం తెలిసిన నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జయకృష్ణ, ప్రతాపరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 30 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో సేవలు అందించారని కొనియాడారు.

విద్యతోనే ఉజ్వల భవిత

ఆళ్లగడ్డ: విద్యతోనే ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. బడి ఈడు పిల్లందరూ బడిలోనే ఉండాలనే కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ శోభావివేకవతి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

రుద్రవరం: కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ సహకరించాలని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యుడు బాబు ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని తిప్పారెడ్డిపల్లెలో సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనవరి 12వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించడంతో పాటు వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందుకు నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో వలంటీర్లు, ఆశా వర్కర్లు ఆరు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని చెప్పారు.